ఆ కనెక్షన్లు నిజమేనా...!

- జేజేఎం పనులపై ప్రభుత్వం ఆరా
- అక్రమాలు నిగ్గుతేల్చేందుకు పల్స్ సర్వే



2019 ఆగస్టు నాటికి..
జిల్లాలో గృహాలు: 4,17,349
కుళాయిలున్నవి గృహాలు: 2,40,311
మిగిలిన గృహాలు: 1,77,038

2019 ఆగస్టు తర్వాత కుళాయిలు బిగించినట్లు చెబుతున్న గృహాలు: 1,76,281

ఈనాడు-తిరుపతి: పల్లె ప్రాంత ప్రజలకు 2024 నాటికి స్వచ్ఛ నీరు అందించేందుకు కేంద్రం నిర్దేశించి లక్ష్యాలను చేరుకున్నట్లు వైకాపా నేతలు చెబుతున్నారు. క్షేత్రస్థాయిలో పనులు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. పైప్‌లైన్లు వేసినా నీటి సరఫరాకు అవసరమైన చర్యలు చేపట్టకపోవడంతో పల్లెల్లో ఇంటింటికీ సురక్షిత తాగునీరు అందడం లేదు. కొన్ని ప్రాంతాల్లో పనులు చేయకున్నా వైకాపా ప్రభుత్వం పూర్తి చేసినట్లు చెబుతోంది. కూటమి ప్రభుత్వం దీనిపై పల్స్ సర్వే నిర్వహించి వాస్తవాలు వెలుగులోకి తేనుంది.

దేశంలోని అన్ని గ్రామీణ కుటుంబాలకు సురక్షిత తాగునీరు అందించేందుకు కేంద్రం 2019 ఆగస్టులో రాష్ట్రాల భాగస్వామ్యంతో జల్ జీవన్ మిషన్ ప్రారంభించింది. ఈ పథకం ప్రణాళిక, ఆమోదం, అమలు, కార్యాచరణ, తాగునీటి సరఫరా పథకాల నిర్వహణ రాష్ట్ర ప్రభుత్వానికి అప్పజెప్పింది. వైకాపా ప్రభుత్వం ఈ నిధులు పక్కదారి పట్టించిందనే ఆరోపణలున్నాయి. తిరుపతి, చిత్తూరు జిల్లాల పరిధిలో 1,667 గ్రామాల్లో ఇంటింటికీ తాగునీరు అందించాలని భావించారు. కేవలం తొమ్మిది గ్రామాల పరిధిలో ఇంకా పనులు కొనసాగుతున్నట్లు గత పాలకులు చెబుతూ వచ్చారు. చాలా ప్రాంతాల్లో నామమాత్రంగా పైపులు వేసి చేతులు దులుపుకొన్నారు.

పల్స్ సర్వేతో పసిగట్టేందుకు
అసలు కనెక్షన్లు ఇచ్చారా, కాగితాలపైనే చూపించారా, కనెక్షన్ ఇస్తే రోజూ నీటి సరఫరా చేస్తున్నారా లేదా అనే అంశాలన్నింటినీ పరిశీలించనున్నారు. నాసిరకంగా చేసిన పనులపైనా దృష్టిసారించనున్నారు. మొత్తంగా వైకాపా అక్రమాలను వెలుగులోకి తీసుకురావడమే కాకుండా గ్రామీణ ప్రజలకు తాగునీటిని అందించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

ఇక్కడే పూర్తి కాలేదట
చిత్తూరు జిల్లా సోమల, పాలసముద్రం, పులిచెర్ల, పుంగనూరు, తిరుపతి జిల్లా చిల్లకూరు, నాయుడుపేట, దొరవారిసత్రం మండలాల్లోని కొన్ని గ్రామాల్లో మాత్రమే పథకం పూర్తి కాలేదని వైకాపా ప్రభుత్వం చెప్పింది. తాగునీరు మోటార్లకు విద్యుత్తు సౌకర్యం కల్పించాలి. ఈ పనులు పెండింగ్‌లో పెట్టి ఇంటింటికీ కుళాయిలు ఏర్పాటు చేసినట్లు గత పాలకులు గొప్పలు చెప్పుకొన్నారు.

కనెక్షన్లు ఇస్తే ఎందుకీ పరిస్థితి
ఇప్పటికీ సురక్షిత తాగునీరు అందక గ్రామీణ ప్రాంత ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు. కుళాయి కనెక్షన్లు ఇచ్చినా నీటి వసతి లేకపోవడంతో గృహాలకు తాగునీరు సరఫరా చేయడం లేదు. చాలా ప్రాంతాల్లో కనెక్షన్లు అలంకారప్రాయంగా మారాయి. ఇంటింటికీ కుళాయి కనెక్షన్ ఇస్తే ఇలాంటి పరిస్థితి ఎందుకు వస్తుందనే విషయాన్ని కూటమి ప్రభుత్వం పరిశీలిస్తోంది.

ఎస్వీయూ పేరుతో కేరళ విద్యాసంస్థ బురిడీ

తిరుపతి (బైరాగిపట్టెడ), న్యూస్‌టుడే: తిరుపతిలోని ఎస్వీ యూనివర్సిటీ దూర విద్యా కేంద్రం పేరుతో కేరళ రాష్ట్రంలోని గ్లోబల్ కన్సల్టెంట్ అనే ఓ ప్రైవేటు విద్యాసంస్థ విద్యార్థులను ముంచేసింది. ఎస్వీయూతో అనుసంధానం చేసుకొని బీఈడీ, ఎంఈడీ ఇంకా పలు కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులకు ఆహ్వానం పలికింది. ఇదంతా కొంతకాలంగా జరుగుతున్నట్లు యూజీసీ ఇటీవల బయటపెట్టింది. కేరళలోని నకిలీ విద్యాసంస్థతో దేశంలోని చాలామంది విద్యార్థులు మోసపోయారని, కనీసం ఈ విషయంలో ఎస్వీయూ పాలకులు ఎందుకు అప్రమత్తంగా లేరని హెచ్చరించింది. ఈ అంశంపై డిస్టెన్స్ ఎడ్యుకేషనల్ బ్యూరో(డెబ్) వారువిశ్వవిద్యాలయ ఉన్నతాధికారులకు సమాధానం ఇవ్వాలంటూ సంజాయిషీ కోరారు. దీనిపై ఆలస్యంగా స్పందించిన అధికారులు ఆ కేరళ విద్యాసంస్థకు తమకు ఎటువంటి సంబంధం లేదంటూ వివరణ ఇచ్చుకున్నారు.



విఖనసాచార్యుల సన్నిధికి శ్రీమలయప్పస్వామి

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారి ఆలయం నుంచి శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారు మంగళవారం ఉత్తరమాడ వీధిలోని శ్రీ విఖనసాచార్యుల సన్నిధికి వేంచేపు చేశారు. ఆస్థానం నిర్వహించి నివేదన చేపట్టారు. విఖనస మహర్షి జయంతి (శ్రవణ పౌర్ణమినాడు జరిగింది. మరుసటి రోజు స్వామి, అమ్మవార్లు శ్రీ విఖనసాచార్యుల సన్నిధికి వేంచేపు చేయడం ఆనవాయితీ. ఆలయ పారుపత్తేదార్ హిమంతగిరి, అధికారులు పాల్గొన్నారు.



ఫ్లాష్‌మాబ్‌లో పాల్గొన్న వైద్య విద్యార్థులు, అధ్యాపకులు

దారుణాలు అరికట్టండి



కొవ్వొత్తుల ర్యాలీలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ తదితరులు

తిరుపతి (మహిళా వర్సిటీ, వైద్యవిభాగం), న్యూస్‌టుడే: మహిళా వైద్యులు, వైద్య విద్యార్థినులపై దాడులు అరికట్టాలని శ్రీ పద్మావతి మహిళా వర్సిటీ ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య వి. ఉమ పేర్కొన్నారు. కోల్‌కతా ఘటనను నిరసిస్తూ ఎస్వీ మెడికల్ కళాశాల జూడాల ఆధ్వర్యంలో మంగళవారం శ్రీ పద్మావతి మహిళా వర్సిటీ పరిపాలనా భవనం ముందు ప్లాష్ మాబ్ నిర్వహించారు. జూడాలు నాటికలు, మైమ్ ప్రదర్శనలతో అత్యాచార ఘటనలను కళ్లకు కట్టారు. రిజిస్ట్రార్ రజిని, స్టూడెంట్ అఫైర్స్ డీన్ కాత్యాయిని పాల్గొన్నారు.

రక్షణకు కట్టుబడతాం.. జూడాలు చేపట్టిన ఆందోళనలకు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ మద్దతు తెలిపారు. వారు చేపట్టిన కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొని రుయా దీక్షా శిబిరం నుంచి స్విమ్స్ కూడలి వరకు సాగారు. జూడాల ఆందోళనను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లినట్లు ఎమ్మెల్యే ఆరణి గుర్తు చేశారు. వైద్యుల రక్షణకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. జనసేన నగర ఇన్‌ఛార్జి కిరణ్‌రాయల్, పట్టణాధ్యక్షులు రాజారెడ్డి, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

నేడు విద్యాసంస్థల బంద్

తిరుపతి (బైరాగిపట్టెడ): కోల్‌కతా ఘటన నేపథ్యంలో విద్యాసంస్థల బంద్‌కు పలు విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చాయి. బుధవారం పలు ప్రైవేటు విద్యాసంస్థలు ముందస్తుగా పాఠశాలలకు సెలవు ప్రకటించాయి.

అమ్మా.. లే అమ్మా



అక్క ఒడిలో చిన్నారి గురు





శివగామి, లక్ష్మీపతి(పాత చిత్రాలు)

- పాల కోసం మృతదేహం వద్ద చంటిబిడ్డ పడ్పు
- కుటుంబ కలహాలతో దంపతుల ఆత్మహత్యాయత్నం
- తల్లి మృతి.. తండ్రి పరిస్థితి విషమం

సరిగ్గా రెండేళ్ల చిన్నారి.. రోజూ అమృతం వంటి తల్లి పాలు కడుపారా కమ్మగా తాగి.. కంటారా ఒడిలో హాయిగా నిద్రపోయేవాడు. లేవగానే మళ్లీ పాల కోసం అమ్మతో మారాం చేసేవాడు. ఉన్నట్టుండి అమ్మ కనిపించలేదు. పోతపాలు తాగలేక.. ఆకలికి తాళలేక గుక్కపట్టి ఏడుస్తున్నా ఆమె రావట్లేదు. రెండు రోజుల తరువాత అమ్మ కంటపడింది. పాలిస్తుందని ఆశతో.. దగ్గరికెళ్లి వచ్చీ రానీ మాటలతో 'అమ్మా.. లే..' అని ఊపుతూ పిలిచినా పలకలేదు. చిన్న ఏడుపుకే అక్కున చేర్చుకునే ఆమె.. ఆకలితో ఇంతలా వెక్కివెక్కి ఏడుస్తున్నా కదల్లేదు. చంటిబిడ్డ ఆకలి తీర్చలేదు. అక్క బిత్తరచూపులు.. అవ్వ నిర్వేదం ఆ బాలుడికి అర్థం కావట్లేదు. ఈ దృశ్యాలు చూసిన వారికి కన్నీరు ఆగట్లేదు. హృదయాన్ని మెలిపెట్టే ఈ ఘటన కేవీబీపురం మండలంలో చోటుచేసుకుంది. - న్యూస్‌టుడే, కేవీబీపురం

పంతం.. విషాదాంతం


కుటుంబంలో చోటు చేసుకున్న చిన్న చిన్న కలహాలకు ఇద్దరు చంటిబిడ్డలు అనాథలుగా మారారు. వారి క్షణికావేశం అఘాతభం తెలియని చిన్నారులకు శాపమైంది. ఏఎస్ఐ లోకనాథం కథనం మేరకు.. శ్రీనివాసపురం గ్రామానికి చెందిన లక్ష్మీపతి(32), శివగామి(28) దంపతులకు కుమార్తె జీవ(4), కుమారుడు గురు(2)లు సంతానం. లక్ష్మీపతి ఆటో నడుపుకొంటూ వ్యవసాయం చేసుకుని కుటుంబాన్ని పోషించుకుంటూ వస్తున్నారు. ఈ నెల 18వ తేదీన ఇంట్లో భార్యాభర్తల మధ్య నెలకొన్న చిన్న వివాదం తారస్థాయికి చేరుకుంది. ఒకరిపై ఒకరు పంతంతో ఇంట్లో పంట కోసం తెచ్చుకున్న క్రిమిసంహారక మందును మొదట భార్య తాగడంతో తరువాత ఇంటికి వచ్చిన భర్త సంఘటనను చూసి అతను క్రిమిసంహారక మందును తాగారు. ఆలస్యంగా పక్కింటి వారు చూసి బాధితులను శ్రీకాళహస్తిలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ భార్య సోమవారం రాత్రి మృతి చెందగా భర్త లక్ష్మీపతి పరిస్థితి విషమంగా కావడంతో రేణిగుంటలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. మృతురాలి తల్లి నాగమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ తెలిపారు. శివగామి మృతదేహానికి మంగళవారం శవపంచనామా నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఆయన తెలిపారు. తల్లి మృతదేహం వద్ద ఆకలితో చంటిబిడ్డ వెక్కివెక్కి ఏడుస్తున్న సంఘటన స్థానికులను కలచివేసింది.

పిల్లల పోషణ, సంరక్షణ ఎలా?
తల్లి చనిపోగా తండ్రి ప్రాణాలతో పోరాడుతున్నారు. దిక్కుతోచని స్థితిలో చిన్నారులు ఉన్నారు. వారి పోషణ, సంరక్షణ నానమ్మకు కష్టమవుతుందని, ప్రభుత్వం స్పందించి చిన్నారుల భవిష్యత్తుకు దోహదపడాలని గ్రామస్థులు కోరుతున్నారు.



అధికారి మారినా.. అదే పేరు

తిరుపతి (బైరాగిపట్టెడ), న్యూస్‌టుడే: అవినీతి ఆరోపణల నేపథ్యంలో హథీరాంజీ మఠం పిటిపర్సన్‌గా గత ప్రభుత్వం రమేష్ నాయుడును నియమించింది. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక రామారావుకు బాధ్యతలు అప్పగించింది. పది రోజులు గడిచినా కార్యాలయ ముఖద్వారం వద్ద ఇంకా రమేష్ నాయుడు పేరున్న నామఫలకాన్నే ఉంచడం గమనార్హం.



సూళ్లూరుపేట, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల బదిలీలకు అవకాశం కల్పించడంతో పైరవీలతో నిబంధనలను తోసిరాజని నచ్చిన చోట పోస్టులు తెచ్చుకునేందుకు పలువురు పాకులాడుతున్నారు. జులై 31 నాటికి ఒకేచోట గరిష్ఠంగా ఐదేళ్ల పనిచేసిన వారందరూ విధిగా బదిలీ కావాల్సి ఉండగా.. సిఫార్సు లేఖలతో సర్దుబాటు చేసుకోవాలని కొందరు చూస్తున్నారు.

ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పలు శాఖలకు చెందిన సుమారు 8,500 మంది ఉద్యోగులు బదిలీ అయ్యేందుకు అవకాశం ఉంది. గ్రామ, వార్డు సచివాలయాల్లో పనిచేస్తున్న 11,300 మందిలో సుమారు 4,800 మందికి బదిలీ అయ్యేందుకు వీలుంది.

■ సిఫార్సు లేఖలతో

బదిలీలకు జీవో విడుదల చేయకముందే పలు శాఖల ఉద్యోగులు కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు, అమాత్యులను ప్రసన్నం చేసుకునేందుకు వారి చుట్టూ ప్రదక్షిణ చేస్తున్నారు. నచ్చిన చోటకు వెళ్లేందుకు కొందరు ఇప్పటికే సిఫార్సు లేఖలు పొందారు. మరికొందరు బదిలీ కాకుండా ఉండేందుకు వీలుగా అసోసియేషన్ పేరుతో లేఖలు తీసుకుని, ఉన్నతాధికారులకు పంపారు. కొన్ని ఉద్యోగ సంఘాలు కాలపరిమితి ముగిసినా సిఫార్సు లేఖలు ఇస్తున్నట్లు సమాచారం. అలాంటివి శ్రీకాళహస్తి, తిరుపతి నియోజకవర్గాల్లో ఎక్కువగా ఉన్నాయి.

■ భార్యాభర్తల పేరుతో

బదిలీల్లో మరికొందరు పనిచేస్తున్న మండలాలు, నియోజకవర్గాలు వదిలి వెళ్లకుండా ఉండేందుకు వీలుగా భార్యాభర్తలు వివిధ శాఖల్లో ఉద్యోగాలు చేస్తూ దగ్గరగా ఉండాలన్న అంశాన్ని పరిగణలోకి తీసుకుని, బదిలీ కాకుండా ఉండేందుకు యత్నిస్తున్నారు.

■ జవహర్‌రెడ్డి వేళ్లు..

సూళ్లూరుపేట నియోజకవర్గంలో పనిచేస్తున్న పలువురు ఉద్యోగులు గత ప్రభుత్వంలో సీఎస్‌గా పనిచేసిన జవహర్‌రెడ్డి అండదండలతో ఒకేచోట విధులు నిర్వహించిన సందర్భాలు ఉన్నాయి. బదిలీపై గూడూరు డివిజన్‌కు వెళ్లి డిప్యుటేషన్‌పై సూళ్లూరుపేటలోనే విధులు నిర్వహించిన సందర్భాలున్నాయి.

పురపాలనకు ఇతర శాఖల నుంచి

తిరుపతి జిల్లాలో పురపాలిక కమిషనర్లు వచ్చేందుకు ఇతర శాఖలకు చెందిన పలువురు ఉత్సుకత చూపుతున్నారు. సూళ్లూరుపేట, నాయుడుపేట పుర కమిషనర్లుగా ఆడిట్ శాఖకు చెందిన వారు వస్తున్నట్లు సమాచారం. సూళ్లూరుపేటకు మార్కాపురం, నాయుడుపేటకు నందికొట్కూరు కమిషనర్లు రానున్నారు. అలాగే వెంకటగిరికి జంగారెడ్డిగూడెం కమిషనర్ నరేంద్రకు మార్గం సుగమం అయినట్లు తెలుస్తోంది. శ్రీకాళహస్తి కమిషనర్ రమేష్ పొన్నూరు వెళ్లే ప్రయత్నాల్లో ఉన్నారు. పుత్తూరు, గూడూరు, పలమనేరు కమిషనర్లకు స్థానచలనం లేనట్లు తెలుస్తోంది.

రూ. 10 లక్షలకు లాక్కొని.. 1.40 కోట్లకు అమ్మి..

- డీకేటీ భూముల్లో స్థిరాస్తి వ్యాపారం
- పెద్దల నుంచి పేదలకు బెదిరింపులు



ఏర్పేడు, న్యూస్‌టుడే: కేంద్ర విద్యా సంస్థలు, అంతర్జాతీయ విమానాశ్రయం, పెద్దఎత్తున పరిశ్రమలు కొలువుదీరిన ఏర్పేడు మండలంలో స్థిరాస్తి వ్యాపారుల ఆగడాలు రోజురోజుకు మితిమీరుతున్నాయి. ప్రభుత్వ, డీకేటీ, పోరంబోకు భూములు అనే తేడా లేకుండా విచ్చలవిడిగా ఆక్రమించి ఇంటి స్థలాలుగా ఏర్పాటు చేసి స్థిరాస్తి వ్యాపారం కొనసాగిస్తున్నారు. వ్యవసాయ భూములను అప్పగించబోమని అడ్డుచెప్పిన రైతులను బెదిరించి.. బలవంతంగా కాజేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే రైతుల నుంచి ఎకరా రూ.పది లక్షల చొప్పున బలవంతంగా కొనుగోలు చేసి రూ.1.40 కోట్లకు అమ్మకాలు చేస్తున్నారనే ఆరోపణలున్నాయి. గత ప్రభుత్వంలో పెద్దఎత్తున కొనుగోలు చేసిన స్థిరాస్తి వ్యాపారులు ల్యాండ్ బ్యాంకింగ్‌గా నిల్వచేసుకుని రికార్డులను వారికి అనుకూలంగా సృష్టించుకున్నారు. ఈ నేపథ్యంలోనే రాజకీయ నేతలు, రెవెన్యూ అధికారుల మధ్య పెద్దఎత్తున నగదు చేతులు మారాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. వైకాపా పాలనలో అవినీతికి పాల్పడిన స్థిరాస్తి వ్యాపారులు కూటమి ప్రభుత్వంలోనూ వారి అక్రమాలను కొనసాగిస్తున్నారు. వీరి ఆగడాలకు అడుకట్టపడేది ఎలాగని గ్రామీణులు వాపోతున్నారు.

పరిశీలించి చర్యలు తీసుకుంటాం
డీకేటీ, ప్రభుత్వ భూములను ఇంటి స్థలాలుగా మార్చి స్థిరాస్తి వ్యాపారం చేయడానికి వీల్లేదు. గతంలో ఇలాంటివి జరిగినట్లు సమాచారం రావడంతో విచారణ చేస్తున్నాం. పూరి స్థాయిలో పరిశీలించి సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకుంటాం. ఆక్రమణలు పూర్తి స్థాయిలో తొలగిస్తాం.
- రవిశంకర్‌రెడ్డి, ఆర్డీవో, శ్రీకాళహస్తి

మహిళలు.. ఇక డ్రోణాచార్యులు

- స్వయం సహాయ సంఘాలకు రాయితీపై అందజేత
- మండలానికి మూడు చొప్పున పంపిణీకి కసరత్తు

గూడూరు, న్యూస్‌టుడే: డ్రోన్ సాగుపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించింది. కేంద్ర ప్రభుత్వంలోని సమమ్, ఆర్‌కేవీవై పథకాలను సద్వినియోగం చేసుకుని ముందుకెళ్తోంది. గత ప్రభుత్వంలో డ్రోన్ల పంపిణీ మరుగున పడటంతో తిరిగి గాడిన పెట్టేందుకు సీఎం చంద్రబాబు చర్యలు చేపట్టారు.

జిల్లాలో 102 సాగు డ్రోన్ల పంపిణీకి వ్యవసాయశాఖ ఏర్పాట్లు చేస్తోంది. ఇందుకు కేంద్ర రాష్ట్రీయ కృషి వికాస యోజన(ఆర్‌కేవీవై), సబ్ మిషన్ అగ్రికల్చర్ మెకానిజమ్ (ఎస్ఎంఏఎమ్) పథకాల ద్వారా 40 శాతం రాయితీ కూడా ఇస్తోంది. దీనిని 2022-23లో కేంద్రం ప్రారంభించినా జగన్ సర్కారు దృష్టి సారించలేదు. కూటమి ప్రభుత్వం స్వయం సహాయ సంఘాల(ఎస్‌హెచ్‌జీ)కు డీసీసీబీల ద్వారా రూ.5 లక్షల రుణం ఇప్పించి డ్రోన్లు పంపిణీ చేయనున్నారు.

రూ.4 లక్షల రాయితీ
పది లీటర్ల సామర్థ్యం ఉన్న డ్రోన్ వ్యయం సుమారుగా రూ.10 లక్షలు కాగా. ఇందుకు కేంద్రం 4 లక్షలు రాయితీ ఇస్తోంది. రూ.5 లక్షలు బ్యాంకులు రుణంగా ఇవ్వనున్నారు. పది శాతం ఎస్‌హెచ్‌జీలు భరించాల్సి ఉంది. నానో యూరియా, నానో డీఏపీలు పిచికారి చేసేందుకు వీలుంది. పోషక ఎరువులు పిచికారీ చేసేందుకు డ్రోన్లు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి.



కిసాన్ డ్రోన్

ఇవీ లాభాలు.. ప్రస్తుతం పురుగు మందు పిచికారీ వైతలకు భారంగా మారింది. తీవ్ర అనారోగ్య సమస్యలతో పాటుగా కూలీల సమస్య వేధిస్తోంది. సాధారణ యంత్రాలతో 200 లీటర్ల నీరు అవసరం కాగా డ్రోన్లను ఉపయోగించడం ద్వారా 10 లీటర్ల నీరు మాత్రమే సరిపోతోంది. ఎదారు నిమిషాల్లోనే ఎకరా మందు పిచికారి చేస్తోంది. నేలలో తేమ, చీడపీడల తీవ్రత తెలుసుకోవడానికి వీలుందని అధికారులు చెబుతున్నారు. దీనిపై సంబంధిత జిల్లా వ్యవసాయ అధికారి, డీఆర్‌డీఏ పీడీలను వివరణ కోరగా ప్రక్రియపై కసరత్తు జరుగుతోందన్నారు.

మహిళా ఆపరేటర్లు
కిసాన్ డ్రోన్ ఆపరేటర్లుగా స్వయం సహాయ సంఘాల్లోని సభ్యులకు బాధ్యతలు ఇవ్వనున్నారు. ఇంటర్ అర్హత ఉన్న వారికి ఎన్‌జీరంగా విశ్వవిద్యాలయంలో 12 రోజుల పాటు శిక్షణ ఇవ్వనున్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి లైసెన్సులు కూడా ఇస్తారు. ఇప్పటికే కొందరిని ఎంపిక చేసి పైలెట్లుగా శిక్షణ ఇచ్చారు.

విషయం : కిసాన్ డ్రోన్లు
ఎన్ని : 102
పథకం : ఆర్‌కేవీవై, సమమ్
ఎవరికి : ఎస్‌హెచ్‌జీలు
అంచనా వ్యయం : రూ.10.20 కోట్లు

సర్వదర్శనానికి 12 గంటలు

తిరుమల, న్యూస్‌టుడే: ఎస్ఎస్‌డీ టోకెన్లు లేకుండా మంగళవారం సాయంత్రానికి క్యూలైన్లలో వచ్చిన భక్తులకు దాదాపు 12 గంటల్లో శ్రీవారి దర్శనం లభించనుందని తితిదే తెలిపింది. సోమవారం శ్రీవారిని 71,595 మంది దర్శించుకోగా.. రూ. 3.89 కోట్లు హుండీ కానుకలు లభించాయి. ● శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఈ నెల 27న తిరుమల శ్రీవారి ఆలయంలో గోకులాష్టమి ఆస్థానం నిర్వహించనున్నారు. 28న తిరుమలలో ఉట్లోత్సవాన్ని నిర్వహిస్తారు. ఆరోజు ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను తితిదే రద్దు చేసింది.



పాచిపట్టిన వంటగదిని పరిశీలిస్తున్న కలెక్టర్ వెంకటేశ్వర్

అపరిశుభ్రతపై కలెక్టర్ ఆగ్రహం

ఏర్పేడు, న్యూస్‌టుడే: ఏర్పేడు మండలంలోని శ్రీసద్గురు మలయాళ స్వామి వ్యాసాశ్రమ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలలో అపరిశుభ్రతపై కలెక్టర్ డా.వెంకటేశ్వర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం సాయంత్రం ఆశ్రమానికి చేరుకున్న ఆయన వంటగది, భోజనశాలను తనిఖీ చేశారు. 400 మంది విద్యార్థులు చదువుతున్నా తాగునీటికి ఆర్వోప్లాంట్ లేకపోవడం, మరుగుదొడ్లకు నీటిసరఫరా ఇవ్వకపోవడం, వంటగది అపరిశుభ్రంగా ఉండటంతో అసహనం వ్యక్తం చేశారు. 45 రోజుల్లో తనిఖీ చేస్తానని, సమస్యలు పరిష్కరించకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. తరచూ తనిఖీలు చేపట్టాలని తహసీల్దార్ భార్గవిని ఆదేశించారు. విద్యార్థులకు వైద్యసేవలు అందించేందుకు ఏఎన్ఎంను ఏర్పాటు చేయాలని సూచించారు. కలెక్టర్ వెంట ఆర్డీవో రవిశంకర్‌రెడ్డి ఉన్నారు.

ఈనాడు
ఈనాడు దినపత్రిక చందాదారులుగా చేరాలని అనుకుంటున్నారా? అయితే మీ ఏరియాలోని ఈనాడు ఏజెంట్ మిత్రులను సంప్రదించండి. లేదా ఈ నెంబర్లకు ఫోన్ చేయండి.
80082 34889, 99597 99553
18003135155

104 FM Tirupati
ఈనాడు FM 104 Mee FM
ఈఫ్‌ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
8008555167, 9000180635

Apollo SPECIALITY HOSPITALS VANAGARAM
అపోలో హాస్పిటల్స్, వనగరం, చెన్నై
డా. రంజిత్ రెడ్డి
ఎంఎస్, ఆర్థో, ఫెలో ఇన్ ఆర్థోస్కోపీ,
ఆర్థోపెడిక్ కన్సల్టెంట్ & ఆర్థోస్కోపిక్ సర్జన్,
కన్సల్టేషన్ కొరకు ఈ తేదీన తిరుపతిలో అందుబాటులో ఉంటారు
తేదీ: 25 ఆగస్ట్ 2024 (ఆదివారం)
సమయం: ఉ. 10.30 గం. నుండి మ. 12.30 గం. వరకు.
మోకాలు మరియు భుజం నొప్పి, కాంప్లెక్స్ ట్రామా, ఆస్టియోఆర్థరైటిస్, ఆర్థ్రాస్టీ, మోకాలు మరియు భుజానికి సంబంధించిన ఆర్థోస్కోపీ సర్జరీలు, పీడియాట్రిక్ ఆర్థోపెడిక్స్, బిగుసుకుపోయిన కీళ్ళు, మోకాలు, తుంటి కీలు, భుజము మరియు మోచేయిని పూర్తిగా మార్చటం, స్కాలియోసిస్, స్పాండిలోలిస్థెసిస్, నడుము మరియు మెడ నొప్పి, వెన్నెముక సంబంధిత అన్ని సమస్యలకు సంప్రదించండి.
ఒపిడి క్లినిక్
10-13-514, తిలక్ రోడ్డు, రెడ్డి అండ్ రెడ్డీస్ కాలనీ, తిరుపతి, ఆం.ప్ర. - 517501
అపాయింట్‌మెంట్స్ కొరకు కాల్ చేయండి: 99083 16127 / 99854 22583

(c) eenadu

శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారిని మంగళవారం ఉదయం బ్రేక్ సమయంలో చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ సంజయ్‌కుమార్ మిశ్రా, మాజీ మంత్రి దాడి వీరభద్రరావు, ఎంపీ గురుమూర్తి దర్శించుకున్నారు. వీరికి తితిదే అధికారులు స్వాగతం పలికి శ్రీవారి దర్శనం చేయించారు.



జస్టిస్ సంజయ్‌కుమార్ మిశ్రా దంపతులు

నేడు తిరుమలకు చిరంజీవి కుటుంబం రాక?

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారి దర్శనార్థం మెగాస్టార్ చిరంజీవి కుటుంబసభ్యులతో కలిసి బుధవారం తిరుమల రానున్నట్లు సమాచారం. గురువారం చిరంజీవి పుట్టిన రోజున శ్రీవారిని దర్శించుకోనున్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ కూడా తిరుమలకు వస్తారా లేదా అనే విషయం అధికారికంగా తెలియాల్సి ఉంది.



శుభగిరినాయుడు పుట్టినరోజు వేడుకల్లో తెదేపా నేతలు

శుభగిరినాయుడు జన్మదిన వేడుకలు

తిరుపతి(గ్రామీణ), న్యూస్‌టుడే: చెర్లోపల్లికి చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్త, స్పెషల్ క్లాస్ కాంట్రాక్టర్ బొల్లినేని శుభగిరినాయుడు పుట్టినరోజు వేడుకలు చెర్లోపల్లిలో చంద్రగిరి తెదేపా మండల అధ్యక్షుడు సుబ్రహ్మణ్యంనాయుడు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. భారీ కేకు కోసి.. శుభగిరినాయుడికి శుభాకాంక్షలు తెలిపారు. సర్పంచి బొల్లినేని సుభాషిణి, చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు గౌస్ బాషా, నాయకులు రమేష్‌నాయుడు, చెంగయ్యానాయుడు తదితరులు పాల్గొన్నారు.

హోంగార్డుల సంక్షేమానికి ప్రాధాన్యం

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: జిల్లాలో పని చేసే హోంగార్డుల సంక్షేమానికి పోలీసుశాఖ ప్రాధాన్యం ఇస్తోందని ఎస్పీ సుబ్బరాయుడు పేర్కొన్నారు. మంగళవారం డీపీఓలో ఏడుగురు హోంగార్డుల వైద్య ఖర్చుల నిమిత్తం ఒక్కొక్కరికి రూ. 4,999 చొప్పున రూ. 34,993 చెక్కుల రూపంలో అందజేశారు. ఇటీవల అనారోగ్యానికి గురైన హోంగార్డుల చికిత్స నిమిత్తం సంక్షేమ నిధి నుంచి నిధులు మంజూరు చేసినట్లు చెప్పారు. అదనపు ఎస్పీలు వెంకట్రావు, డీఎస్పీ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



హోంగార్డుకు చెక్కు అందజేస్తున్న ఎస్పీ సుబ్బరాయుడు

23న ఉద్యోగ మేళా

తిరుపతి(బైరాగిపట్టెడ), న్యూస్‌టుడే: ఎస్వీ యూనివర్సిటీ ఎంప్లాయిమెంట్ కార్యాలయంలో ఈ నెల 23వ తేదీన ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు ఆ కార్యాలయ అధికారి శ్రీనివాసులు తెలిపారు. 8 కంపెనీల ప్రతినిధులు హాజరవుతారని, మొత్తం 680 ఉద్యోగాలు భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు.

భూ వివాదాలు సత్వరమే పరిష్కరించాలి

తాడేపల్లి : సంబంధిత శాఖల సమన్వయంతో భూ వివాదాలకు సత్వర పరిష్కారం చూపాలని విద్య, ఐటీ శాఖల మంత్రి లోకేశ్ అధికారులను ఆదేశించారు. గుంటూరు జిల్లా మంగళగిరి నియోజకవర్గంలోని ఉండవల్లి నివాసంలో మంగళవారం నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ● శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం పరిధిలోని బీఈడీ, రికార్డు ఫీజులు తగ్గించాలని ఎన్ఎస్‌యూఐ ప్రతినిధులు కోరారు. ● పార్ట్‌టైమ్ జాబ్ ఆశచూపి తమ బ్యాంక్ ఖాతా నుంచి రూ. 16 లక్షల వరకు సైబర్ మోసాన్ని పాల్పడ్డారని కామకూరుకు చెందిన గురేష్ వినతిపత్రం అందించారు.



బ్యానర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్ వెంకటేశ్వర్, వైద్య సిబ్బంది

పరిసరాల పరిశుభ్రతతోనే రోగాల నియంత్రణ

తిరుపతి(కలెక్టరేట్), న్యూస్‌టుడే: పరిసరాలు, వ్యక్తిగత శుభ్రతతోనే రోగాలను నియంత్రించవచ్చని కలెక్టర్ వెంకటేశ్వర్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో వైద్య, ఆరోగ్యశాఖ రూపొందించిన ప్రపంచ దోమల దినోత్సవ బ్యానర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఏటా ఆగస్టు 20న ప్రపంచ దోమల నియంత్రణ దినోత్సవాన్ని జరుపుకొంటున్నట్లు తెలిపారు. డీఎంహెచ్‌వో శ్రీహరి, డిప్యూటీ డీఎంహెచ్‌వో సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

శ్రీసిటీలో వినూత్న 'స్కోర్' పోర్టల్ ప్రారంభం

శ్రీసిటీ(వరదయ్యపాళెం): సుస్థిర పారిశ్రామిక అభివృద్ధి చర్యల్లో భాగంగా తిరుపతి జిల్లా శ్రీసిటీ మరో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థలో పరస్పర సహకార ఆర్థిక విధానాలను ముందుకు తీసుకెళ్లే లక్ష్యంతో 'స్కోర్'(శ్రీసిటీ ఆన్‌లైన్ రిసోర్స్ ఎక్స్ఛేంజ్) పేరుతో వెబ్ పోర్టల్‌ను ప్రారంభించింది. మంగళవారం నిర్వహించిన వర్చువల్ లాంచ్ కార్యక్రమంలో వివిధ పరిశ్రమల పర్యావరణ నిర్వాహకులు, సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లు పాల్గొన్నారు. అమెరికాలోని మిచిగాన్ యూనివర్శిటీకి చెందిన సస్టైనబిలిటీ నిపుణులు డా.సుధాకర్ జీ.రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరు కాగా, శ్రీసిటీ ప్రెసిడెంట్(ఆపరేషన్స్) సతీష్‌కామత్ ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ వర్చువల్ సమావేశంలో శ్రీసిటీ జనరల్ మేనేజర్(పర్యావరణం) డా.పి.వెంకటేశ్వరన్ మాట్లాడుతూ స్కోర్ అనేది వనరుల భాగస్వామ్యం కోసం ఆన్‌లైన్ నెట్‌వర్కును ఏర్పాటు చేసి, సమాచార మార్పిడికి, పర్యావరణ, ఆర్థిక ప్రభావిత విషయ విశ్లేషణకు సహకారం అందిస్తుందని వివరించారు. శ్రీసిటీ ఎండీ డా.రవీంద్రసన్నారెడ్డి మాట్లాడుతూ 'స్కోర్' ఇతర సెజ్‌లకు ఓ నమూనాగా ఉపయోగపడుతుందన్నారు. డా.సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులకు పింఛను పెంచాలని ఆందోళన

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: ఉద్యోగ విరమణ పొందిన ఆర్టీసీ ఉద్యోగులకు కనీస పింఛను రూ.9 వేలు ఇవ్వాలని ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి రవీంద్రనాథ్ వర్మ డిమాండ్ చేశారు. దీనిపై మంగళవారం కడప పీఎఫ్ కార్యాలయం ఎదుట కడప, కర్నూలు, అనంతపురం, చిత్తూరు ఉమ్మడి జిల్లాలకు సంబంధించిన విశ్రాంత ఉద్యోగులు ధర్నా చేపట్టారు. ప్లకార్డులు పట్టుకుని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం పీఎఫ్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. సంఘం నాయకులు రాజారెడ్డి, ఎంవీ నారాయణ, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తిరుచానూరులో పట్టపగలే చోరీ

తిరుచానూరు, న్యూస్‌టుడే: తిరుచానూరు గ్రామ పంచాయతీ పరిధిలోని కొత్తవీధిలో మంగళవారం ఓ ఇంట్లో పట్టపగలే చోరీ చేసింది. కొత్తవీధిలో భారతి కుటుంబ సభ్యులతో కలిసి నివాసం ఉంటోంది. తన నివాసానికి కింద భాగంలో ఆమె టైలరింగ్ షాపు నడుపుతోంది. ఈ క్రమంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో దొంగలు ప్రవేశించి బీరువాలోని 23 సవర్ల బంగారం, రూ. 50 వేల నగదు చోరీ చేశారు. ఈ విషయాన్ని గుర్తించిన బాధితురాలు తిరుచానూరు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు దర్యాప్తు చేస్తున్నారు.

EENADU Classifieds

FINANCIAL SERVICES

SHARES

ట్రేడింగ్ ద్వారా డబ్బు సంపాదించాలనుకుంటున్నారా? మా రిస్క్ ప్రొటెక్షన్ గైడెన్స్, ఫ్రీ సిగ్నల్స్ ద్వారా మంచి ఆదాయం పొందుటకు సంప్రదించండి: 9515789355

JOBS

YIP Pvt Ltd Recruits Male or Female Age 18 to 45 Qul: 10th to Any Degree, Salary 18000 and above work from home facility is available 81218 18692.

WANTED QUALIFIED and Experience Teachers for Primary & High School. Salary will Commensurate based on Experience SUDHAHA LITTLE CITIZENS HIGH SCHOOL, R.C.Road, TPT. ✆ 91824 74754.

Wanted Accounts Assts. - B.Com/ M.Com Graduates with Tally & MS Office to Work at Chittoor - M.Kesavulu Naidu, Auditor ✆ 94407 37757.

Urgent Requirement - Emplioyees, Qlf: Diploma, B.Tech (Mec, EEE, ECE, Che, Ist) 2018-2021 Passout. Interview: 22nd Aug. VSP. ✆ 9290762223, 9290762224.

కీర్తి మెడికల్స్ స్టోర్స్ ప్రైలి॥ తిరుపతి నందు పనిచేయుటకు అభ్యర్థులు కావలెను. మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ సీనియర్/ జూనియర్ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ సిస్టమ్ ఆపరేటర్ (కంప్యూటర్ ఆపరేటర్స్), డెలివరీబాయ్స్ కావలెను. అనుభవం కలవారికి ప్రాధాన్యత కలదు. జీతం : 12 వేలు to 22000 Q: డిగ్రీ/ బి.ఫార్మసీ. Cell: 90520 02155, 77299 96420.

ఇంటి దగ్గర ఉండి వర్క్‌చేసే గొప్ప అవకాశం. పార్ట్‌టైమ్: 20,000/- ఫుల్‌టైమ్: 30,000/- ఆదాయం సంపాదించవచ్చు. ఎటువంటి రిజిస్ట్రేషన్ ఫీజులేదు. ✆ 93465 24553.

చిత్తూరులో క్యాంటీన్లో పనిచేయడానికి ఆటో, కారు డ్రైవర్లు, వంట మాస్టర్లు, టీ మాస్టర్లు, సప్లయర్లు, క్లీనర్లు కావలెను. పార్ట్ టైమ్, మహిళలకు అవకాశం. సంప్ర॥ 63020 07450.

SECURITY GUARDS

గూడూరు టౌన్ పరిసర ప్రాంతాలలో పనిచేయుటకు అనుభవం ఉన్న సెక్యూరిటీ ASO (18,500) & గార్డ్స్ (16,500) కావలెను. 12 Hrs డ్యూటీ, PF, ESI కలదు. ఫ్రీ రూం + Subsidy Food. ✆ 95502 14234

THE EENADU WAY CLASSIFIEDS B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు వివరాలకు... 80085 13290

మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి B/W: రూ. 600 Colour: రూ. 800

ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అత నిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఇండియన్ బ్యాంక్ జోనల్ ఆఫీస్ తిరుపతి

इंडियन बैंक Indian Bank इलाहाबाद ALLAHABAD

స్థిరాస్తులు విక్రయమునకు అమ్మకం ప్రకటన "అపెండిక్స్-IV-A" (నిబంధన 8(6) అంశాలు చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లోని రూల్ 8(6) & 6(2) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి ముఖ్యంగా "ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)"లకు నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా, సెక్యూర్డు క్రెడిటార్‌కు తనఖా పెట్టిన / ఛార్జీ చేసిన దిగువ తెలిపిన స్థిరాస్తులను ఇండియన్ బ్యాంక్, బ్రాంచ్ (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారిచే భౌతికంగా/నిర్మాణాత్మకంగా/లాంఛనముగా (ఏది వర్తించునో అది) స్వాధీనం చేసుకున్న సదరు స్థిరాస్తులను బ్యాంకు వారికి రావలసిన బకాయిలు రాబట్టుకునేందుకు **"ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది"** ప్రాతిపదికన ఇ-వేలం ద్వారా **తేది.11-09-2024** న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించటమైనది.

క్ర సం	ఆస్తి వివరములు ఆస్తి ఐడి (స్వాధీనత స్థితి)	ఋణగ్రహీత / హామీదారు / తనఖాదారుల పేర్లు మరియు చిరునామా	సెక్యూర్డ్ డిపాజిట్ మొత్తం	రిజర్వు ధర / ధరావత్తు (ఇ.ఎమ్.డి) / బిడ్ పెంపుదల మొత్తం	బ్రాంచ్ పేరు ఫోన్ నెం
1)	చిత్తూరు జిల్లా, పాకాల సబ్-జిల్లా, శ్రీ బాలాజీ రిజిస్ట్రేషన్ జిల్లా, పులిచెర్ల మండలం, తలారివారిపల్లి గ్రామం, కల్లూరు పోస్ట్ ఖాతాలో సర్వే నెం.268-6 లోని ఓపెన్ ప్లాట్ శ్రీమతి సి. స్వాతి గారి పేరున కలదు. Property ID No. IDIB6394991010 (భౌతికంగా స్వాధీనం)	**ఋణగ్రహీత** శ్రీమతి సి. స్వాతి, భర్త. సి. ప్రసాద్ బాబు, 4-469-1, జింకలమిట్ట, దామలచెరువు, పాకాల మండలం, చిత్తూరు జిల్లా, ఆం.ప్ర-517152 **హామీదారు** శ్రీ ఇ. మునిరత్నం, తండ్రి. ఇ. గంగయ్య, ఎరసానిపల్లి గ్రామం, కల్లూరు పోస్ట్, పులిచెర్ల మండలం, చిత్తూరు జిల్లా, ఆం.ప్ర-517113	తేది.16.08.2024 నాటికి రూ.16,67,966/- (అక్షరాల పదహారు లక్షల అరవై ఏడు వేల తొమ్మిది వందల అరవై ఆరు రూపాయలు మాత్రమే) తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఛార్జీలు మరియు ఖర్చులు మొ॥వి.	రూ.9,50,000/- / రూ.95,000/- / రూ.10,000/-	కల్లూరు బ్రాంచ్ ఫోన్ నెం : 63048 25147
	QR కోడ్: బ్యాంక్ వెబ్‌సైట్ www.indianbank.in	ఇ-వేలం వెబ్‌సైట్	డాక్యుమెంట్ (ఇ-వేలం చిత్రం)	ఆస్తి ప్రదేశం	ఆస్తి యొక్క వీడియో / ఆస్తి యొక్క ఫోటోలు
	ఇ-వేలం తేది & సమయం : 11-09-2024, ఉదయం గం.11.00 లకు			ఆస్తి పై ఋణభారములు : లేవు	
2)	తిరుపతి జిల్లా, శ్రీ బాలాజీ రిజిస్ట్రేషన్ జిల్లా, తిరుపతి సబ్-డివిజన్, తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్, వార్డు నెం.11, సదరన్ రో లైన్, డి.నెం.11-1-63ఎ, టి.ఎస్.నెం.2029, గాంధీ రోడ్డు, స్థలం విస్తీర్ణం 619.92 చ॥అ॥లు లేదా 68.88 చ॥గ॥లులోని మద్రాస్ టెర్రస్‌తో గల భవనం శ్రీ ఎమ్. మధుసూదన రావు గారి పేరున కలదు. Property ID No. IDIB463880555 (లాంఛనాత్మకంగా స్వాధీనం)	**ఋణగ్రహీత** మెస్సర్స్ మెట్రో షూస్, ప్రొప్రయిటర్ : ఎమ్. మల్లిశెట్టి మధుసూదన రావు, తండ్రి. లేటు వెంకటేశ్వర రావు, డి.నెం. 11-1-63ఎ, చౌక్ లేన్, గాంధీ రోడ్డు, తిరుపతి-517201. **హామీదారు** శ్రీ ఎమ్. శ్రీమతి భువన, భర్త. ఎమ్. మధుసూదన రావు, డి.నెం.11-1-63ఎ, చౌక్ లేన్, గాంధీ రోడ్డు, తిరుపతి-517201.	తేది.16.08.2024 నాటికి రూ.40,07,597/- (అక్షరాల నలభై లక్షల ఏడు వేల ఐదు వందల తొంభై ఏడు రూపాయలు మాత్రమే) తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఛార్జీలు మరియు ఖర్చులు మొ॥వి.	రూ.26,40,000/- / రూ.2,64,000/- / రూ.20,000/-	తిరుపతి బ్రాంచ్ ఫోన్ నెం : 94906 90268
	QR కోడ్: బ్యాంక్ వెబ్‌సైట్ www.indianbank.in	ఇ-వేలం వెబ్‌సైట్	డాక్యుమెంట్ (ఇ-వేలం చిత్రం)	ఆస్తి ప్రదేశం	ఆస్తి యొక్క వీడియో / ఆస్తి యొక్క ఫోటోలు
	ఇ-వేలం తేది & సమయం : 11-09-2024, ఉదయం గం.11.00 లకు			ఆస్తి పై ఋణభారములు : లేవు	
3)	ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా (ప్రస్తుతం తిరుపతి), గూడూరు రిజిస్ట్రేషన్ జిల్లా, సూళ్ళూరుపేట సబ్ రిజిస్ట్రేషన్, సూళ్ళూరుపేట మున్సిపాలిటీ, వనంతోపు వీధి ఏరియా, డి.నెం.4-199 యొక్క పడమర వైపున, పట్టా నెం.159, సర్వే నెం.5/2 మరియు 20 లో ఇంటి స్థలం విస్తీర్ణం ఎకరా 1.00 సెంట్లు లేదా 593 అంకణములు లేదా 4749.11 చ॥గ॥లులోని నివాసయోగ్యమైన ఫ్లాట్ 1) శ్రీ కందగడ్డల నాగేశ్వర రావు మరియు 2) శ్రీ కందగడ్డల కోటేశ్వర రావు (మరణించినారు) వారి పేరున కలదు. 1వ అంతస్థు, : ఫ్లాట్ నెం. 1,2,3,4,5,6,8,9,10 2వ అంతస్థు : ఫ్లాట్ నెం.1,2,3,8,9 3వ అంతస్థు : ఫ్లాట్ నెం.4,5,7,8,10 మొత్తం 19 ఫ్లాట్లు సూళ్ళూరుపేట, మున్సిపాలిటీ నుండి తనఖా ఉంచబడిన 4వ అంతస్తులోని ఫ్లాట్స్ నెం. 1,2,3,4 Property ID No. IDIB6609853570A (భౌతికంగా స్వాధీనం)	మెస్సర్స్ ఎస్ హోమ్స్, డి.నెం.8-3-167, మహదేవ నగర్, వనంతోపు, సూళ్ళూరుపేట, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా	తేది.16.09.2022 నాటికి రూ.2,21,53,903/- (అక్షరాల రెండు కోట్ల ఇరవై ఒక్క లక్షల యాభై మూడు వేల తొమ్మిది వందల మూడు రూపాయలు మాత్రమే) తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఛార్జీలు మరియు ఖర్చులు మొ॥వి.	రూ.3,18,00,000/- / రూ.31,80,000/- / రూ.50,000/-	నాయుడుపేట బ్రాంచ్ ఫోన్ నెం : 99082 85130
	QR కోడ్: బ్యాంక్ వెబ్‌సైట్ www.indianbank.in	ఇ-వేలం వెబ్‌సైట్	డాక్యుమెంట్ (ఇ-వేలం చిత్రం)	ఆస్తి ప్రదేశం	ఆస్తి యొక్క వీడియో / ఆస్తి యొక్క ఫోటోలు
	ఇ-వేలం తేది & సమయం : 11-09-2024, ఉదయం గం.11.00 లకు			ఆస్తి పై ఋణభారములు : లేవు	
4)	చిత్తూరు జిల్లా, శ్రీ బాలాజీ రిజిస్ట్రేషన్ జిల్లా, తిరుపతి సబ్ జిల్లా, తిరుపతి అర్బన్ మండలం నెం.29, తిరుపతి గ్రామ ఖాతాల్లో, తిరుపతి మున్సిపల్ 19వ వార్డు, తిరుచానూరు రోడ్డు, రెసిడెన్షియల్ ఏరియా, సర్వే నెం.139/1 లో ఖాళీ భూమి లోని 1133.33 చ.గ.లు ఖాళీ స్థలము. షెడ్యూల్ బి : 1133.33 చ॥గ॥లు విస్తీర్ణం గల భూమిలోని విస్తీర్ణం 37.95 చ॥గ॥లులోని అవిభాజ్యమైన వాటాతో ఉన్న ప్రతిపాదిత బిల్టప్ ఏరియా నందు సారథి షెల్లర్స్ భవనంలోని ఉపయోగాల హక్కు మరియు ఎంజాయి, కామన్ ఏరియాలు మరియు సదుపాయాలు మొ॥వితో ఉన్న ఫ్లాట్. షెడ్యూల్ సి : తిరుచానూర్ రోడ్డు, రెసిడెన్షియల్ ఏరియా, మున్సిపల్ 19వ వార్డు, సర్వే నెం.139/1 వద్ద గల బిల్టప్ ఏరియా 1994 చ॥అ॥లుతో కామన్ ఏరియాతో కలిపి సారథి షెల్లర్స్ లోని 6వ అంతస్తులోని నెం.601 తో ఉన్న ఫ్లాట్. Property ID No. IDIB6511102158 (లాంఛనాత్మకంగా స్వాధీనం)	శ్రీ టి. వెంకటేష్ బాబు మరియు శ్రీమతి వి జి మంజుల	తేది.16.08.2024 నాటికి రూ.15,90,516/- (అక్షరాల పదిహేను లక్షల తొంభై వేల ఐదు వందల పదహారు రూపాయలు మాత్రమే) తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఛార్జీలు మరియు ఖర్చులు మొ॥వి.	రూ.63,13,000/- / రూ.6,31,000/- / రూ.20,000	తిరుపతి బ్రాంచ్ ఫోన్ నెం : 94906 90268
	QR కోడ్: బ్యాంక్ వెబ్‌సైట్ www.indianbank.in	ఇ-వేలం వెబ్‌సైట్	డాక్యుమెంట్ (ఇ-వేలం చిత్రం)	ఆస్తి ప్రదేశం	ఆస్తి యొక్క వీడియో / ఆస్తి యొక్క ఫోటోలు
	ఇ-వేలం తేది & సమయం : 11-09-2024, ఉదయం గం.11.00 లకు			ఆస్తి పై ఋణభారములు : లేవు	
5)	తిరుపతి జిల్లా, రేణిగుంట సబ్ జిల్లా, రేణిగుంట మండలం, తిరుచానూర్ గ్రూప్, యర్రమరెడ్డి పాలెం గ్రామ ఖాతాలో, సర్వే నెం.517 వద్ద గల స్థలం. తిరుపతి, రేణిగుంట మండలం, యెర్రంరెడ్డిపాలెం గ్రామం & గ్రామ పంచాయితీ, ఎస్టేట్, డి.నెం.11-30/3, సర్వే నెం.517 లోని గ్రౌండ్ ఫ్లోర్‌లో బ్యాంక్ లోన్ తీసుకుని నిర్మించిన గ్రౌండ్ ఫ్లోర్ ఇండస్ట్రియల్ షెడ్ మరియు కొనుగోలు చేసిన మిషనరీ యొక్క స్ట్రక్చర్‌తో నిర్మించబడిన సిజిఐ షీట్. Property ID No. IDIB6647775527 (లాంఛనాత్మకంగా స్వాధీనం)	మెస్సర్స్ అతిథి పేపర్ & రబ్బర్ ప్రై లి., శ్రీ బి. పద్మనాభం, తండ్రి. శ్రీ బి. అంకి రెడ్డి మరియు శ్రీమతి ఎన్. భవాని, భర్త. శ్రీ ఎన్. రాధాకృష్ణ	తేది.16.08.2024 నాటికి రూ.75,57,742/- (అక్షరాల డెబ్బై ఐదు లక్షల యాభై ఏడు వేల ఏడు వందల నలభై రెండు రూపాయలు మాత్రమే) తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఛార్జీలు మరియు ఖర్చులు మొ॥వి.	రూ.63,66,000/- / రూ.6,36,600/- / రూ.20,000/-	తిరుపతి బ్రాంచ్ ఫోన్ నెం : 94906 90268
	QR కోడ్: బ్యాంక్ వెబ్‌సైట్ www.indianbank.in	ఇ-వేలం వెబ్‌సైట్	డాక్యుమెంట్ (ఇ-వేలం చిత్రం)	ఆస్తి ప్రదేశం	ఆస్తి యొక్క వీడియో / ఆస్తి యొక్క ఫోటోలు
	ఇ-వేలం తేది & సమయం : 11-09-2024, ఉదయం గం.11.00 లకు			ఆస్తి పై ఋణభారములు : లేవు	
6)	తిరుపతి జిల్లా, తిరుపతి సబ్ జిల్లా, తిరుపతి అర్బన్ మండలం, తిరుపతి మున్సిపల్ కార్పోరేషన్, 20వ వార్డు, కొత్తపల్లి కొనసాగింపు రెసిడెన్షియల్ ఏరియా, నెం.9, అక్కారంపల్లి గ్రామ ఖాతాల్లో, సర్వే నెం.124/8 లోని ఎ.0.42 సెంట్లు పూర్తి విస్తీర్ణం మరియు యస్.నెం.124/10 లోని ఎ.0.22 సెంట్లు పూర్తి విస్తీర్ణంలలో జయ గోవింద గ్రీన్ అను పేరుగా గల అపార్ట్‌మెంట్‌కు కేటాయించిన 1049 చ.గ.లు లేదా 9441 చ.అ.లు విస్తీర్ణం గల స్థలము. షెడ్యూల్ బి : 1049 చ॥గ॥లు విస్తీర్ణం గల స్థలంలోని విస్తీర్ణం 61.12 చ॥గ॥లులోని అవిభాజ్యమైన వాటాతో ఉన్న ప్రతిపాదిత బిల్టప్ ఏరియా నందు జయ గోవింద గ్రీన్ భవనంలోని ఉపయోగాల హక్కు మరియు ఎంజాయి, కామన్ ఏరియాలు మరియు సదుపాయాలు మొ॥వితో ఉన్న ఫ్లాట్. షెడ్యూల్ సి : కొత్తపల్లి ఎక్స్‌టెన్షన్ రెసిడెన్షియల్ ఏరియా, 20వ వార్డు, తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్, అక్కారాంపల్లి గ్రామ ఖాతాలు యొక్క సర్వే నెం.124/8 మరియు 124/10 వద్ద గల మెస్సర్స్ సురభి హోమ్స్ డెవలపర్స్ వారిచే నిర్మించబడిన బిల్టప్ ఏరియా 1480 చ॥అ॥లుతో కామన్ ఏరియా, కార్ పార్కింగ్, సదుపాయాలతో ఉన్న జయ గోవిందం గ్రీన్‌లోని 4వ అంతస్తులోని నెం.504 తో ఉన్న ఫ్లాట్. Property ID No. IDIB6842776606 (లాంఛనాత్మకంగా స్వాధీనం)	శ్రీమతి వి జి మంజుల మరియు శ్రీ టి. వెంకటేష్ బాబు	తేది.16.08.2024 నాటికి రూ.57,85,028/- (అక్షరాల యాభై ఏడు లక్షల ఎనభై ఐదు వేల ఇరవై ఎనిమిది రూపాయలు మాత్రమే) తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఛార్జీలు మరియు ఖర్చులు మొ॥వి.	రూ.33,00,000/- / రూ.3,31,000/- / రూ.20,000	తిరుపతి బ్రాంచ్ ఫోన్ నెం : 94906 90268
	QR కోడ్: బ్యాంక్ వెబ్‌సైట్ www.indianbank.in	ఇ-వేలం వెబ్‌సైట్	డాక్యుమెంట్ (ఇ-వేలం చిత్రం)	ఆస్తి ప్రదేశం	ఆస్తి యొక్క వీడియో / ఆస్తి యొక్క ఫోటోలు
	ఇ-వేలం తేది & సమయం : 11-09-2024, ఉదయం గం.11.00 లకు			ఆస్తి పై ఋణభారములు : లేవు	
7)	చిత్తూరు జిల్లా, చిత్తూరు సబ్-జిల్లా, చిత్తూరు మండలం, చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్, నెం.76, కట్టమంచి గ్రామ ఖాతాలో, రెడ్డి వీధి, సర్వే నెం.221/1 లోని ఖాళీ భూమి విస్తీర్ణం 10,713 చ॥అ॥లు ఎమ్ సి డి నెంలు.1-497, 488 మరియు 499 తో కలదు. షెడ్యూల్-బి : ఎ షెడ్యూల్ నందు చెప్పబడిన మొత్తం విస్తీర్ణం 10713 చ॥అ॥లులోని అవిభాజ్యమైన వాటాతో ఉన్న 600 చ॥అ॥లు లేదా 66.67 చ॥గ॥లులోని కామన్ ఏరియాలు, అన్ని సదుపాయాలు ప్రహరీ గోడ, బోర్ వెల్ సర్వీస్ కనెక్షన్, ఓవర్ హెడ్ ట్యాంక్స్ గేట్స్ తో కలదు. షెడ్యూల్-సి : ఎ షెడ్యూల్ స్థలం నందు చెప్పబడిన కట్టమంచి టవర్స్ పద్ద నిర్మించబడిన 2155 చ॥అ॥లు విస్తీర్ణంతో ఫినిష్డ్ నివాసయోగ్యమైన ఫ్లాట్ యొక్క భవనం లేదా ఫ్రేమ్డ్ స్ట్రక్చర్ యొక్క పోర్షన్ వద్ద నాల్గవ అంతస్తులోని ఫ్లాట్ నెం.505 తో కలదు. Property ID No. IDIB6115249068 (లాంఛనాత్మకంగా స్వాధీనం)	శ్రీ పి. వరుణ్ రెడ్డి (దరఖాస్తుదారు & తనఖాదారు), తండ్రి. పి. రంగప్ప శ్రీనివాస మూర్తి, డి.నెం.10-15-76, ఫ్లాట్ 006, వివి ప్లాజా అపార్ట్‌మెంట్స్, కెకె లే-అవుట్, తిరుపతి-517501. శ్రీమతి పి. ప్రణీత (సహ-దరఖాస్తుదారు), భర్త. పి. వరుణ్ రెడ్డి, డి.నెం.10-15-76, ఫ్లాట్ 006, వివి ప్లాజా అపార్ట్‌మెంట్స్, కెకె లే-అవుట్, తిరుపతి-517501. రికార్డ్స్ ప్రకారం చిరునామా శ్రీ టి. నీరిష్, జిపిఏ హోల్డర్ పి. వరుణ్ రెడ్డి, తండ్రి. టి. సదాశివ రెడ్డి, డి.నెం.490/బి, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి (ప్రస్తుత చిరునామా) ఫ్లాట్ నెం.601, 6వ అంతస్తు, కట్టమంచి టవర్స్, శివాలయం గుడి దగ్గర, రెడ్డి వీధి, చిత్తూరు. శ్రీమతి సి. హరిని, భర్త. టి. నీరిష్, ఫ్లాట్ నెం.601, 6వ అంతస్తు, కట్టమంచి టవర్స్, శివాలయం గుడి దగ్గర, రెడ్డి వీధి, చిత్తూరు.	తేది.18.08.2024 నాటికి రూ.59,95,392/- (అక్షరాల యాభై తొమ్మిది లక్షల తొంభై ఐదు వేల మూడు వందల తొంభై రెండు రూపాయలు మాత్రమే) తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఛార్జీలు మరియు ఖర్చులు మొ॥వి.	రూ.62,84,000/- / రూ.6,28,000/- / రూ.20,000	చిత్తూరు బ్రాంచ్ ఫోన్ నెం : 9862 814334
	QR కోడ్: బ్యాంక్ వెబ్‌సైట్ www.indianbank.in	ఇ-వేలం వెబ్‌సైట్	డాక్యుమెంట్ (ఇ-వేలం చిత్రం)	డాక్యుమెంట్ (ఇ-వేలం	ఆస్తి యొక్క వీడియో / ఆస్తి యొక్క ఫోటోలు
	ఇ-వేలం తేది & సమయం : 11-09-2024, ఉదయం గం.11.00 లకు			ఆస్తి పై ఋణభారములు : లేవు	
8)	షెడ్యూల్ ఎ : చిత్తూరు జిల్లా, చిత్తూరు రిజిస్ట్రేషన్ సబ్-జిల్లా, చిత్తూరు మండలం, చిత్తూరు టౌన్ మరియు మున్సిపాలిటీ నెం.76, కట్టమంచి రెవెన్యూ గ్రామం ఖాతాలో, చిత్తూరు-పుత్తూరు రోడ్డు ఏరియా. సర్వే నెం. 411/3 లోని మొత్తం విస్తీర్ణం ఎకరా 0.38 సెంట్లులోని దగ్గరలో గల డి.నెం.22-1135/5 లోని ఖాళీ ఇంటి స్థలం. షెడ్యూల్ బి : ఎ-షెడ్యూల్ ఆస్తి లోని మొత్తం విస్తీర్ణం 2457 చ॥అ॥లు లేదా 273 చ॥గ॥లులోని అవిభాజ్యమైన వాటాతో ఉన్న విస్తీర్ణం 295.05 చ॥అ॥లు లేదా 32.88 చ॥గ॥లులోని ఖాళీ స్థలం ఉపయోగం యొక్క హక్కు మరియు ఎంజాయి కామన్ ఏరియా మరియు సదుపాయాలు మొ॥వితో ఉన్న భవనంలోని ఫ్లాట్. షెడ్యూల్ సి : ఎ-షెడ్యూల్‌లోని చెప్పబడిన ప్రాంగణంలోని "శ్రీ సాయి నిలయం" అను పేరుతో ఉన్న నివాసయోగ్యమైన భవనంలోని 1060 చ॥అ॥లుతో మూడవ అంతస్తులోని ఫ్లాట్ నెం.402 ఆర్‌సిసి రూఫ్ భవనం సెల్లార్‌లోని విస్తీర్ణం 100 చ॥అ॥లుతో ఒక కార్ పార్కింగ్ ఏరియా మరియు ఫ్లాట్ నెం.402 కొరకు అన్ని ఫ్లోర్స్‌లోని కార్ పార్కింగ్‌తో సాధారణ హక్కులు, నీటి సదుపాయం, డ్రైనేజి పైప్స్, కామన్ ఏరియాలోని హక్కు అనగా దారి, మెట్లు, సెప్టిక్ ట్యాంక్, బోర్ వెల్, మున్సిపల్ వాటర్ సప్లై, లిఫ్ట్ మరియు సాధారణ దారులుతో కలదు. Property ID No. IDIB6529499051 (లాంఛనాత్మకంగా స్వాధీనం)	శ్రీ కె ఎస్ మహేష్, మరియు శ్రీ కె. సుదర్శనం, శ్రీ సాయి నిలయం, ఫ్లాట్ నెం.402, నెం.76 యొక్క డోర్ నెం.22-1135/5, కట్టమంచి రెవెన్యూ గ్రామం, చిత్తూరు.	తేది.30.07.2024 నాటికి రూ.20,58,108/- (అక్షరాల ఇరవై లక్షల యాభై ఎనిమిది వేల నూట ఎనిమిది రూపాయలు మాత్రమే) తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఛార్జీలు మరియు ఖర్చులు మొ॥వి.	రూ.29,50,000/- / రూ.2,95,000/- / రూ.50,000	కొంగారెడ్డిపల్లి బ్రాంచ్ ఫోన్ నెం : 80727 02266
	ఇ-వేలం తేది & సమయం : 20-09-2024, ఉదయం గం.11.00 లకు			ఆస్తి పై ఋణభారములు : లేవు	

వేలం బిడ్ ఫారం మరియు నియమ నిబంధనల కొరకు మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ **PSB Alliance Pvt. Ltd.,** వారి వెబ్‌సైట్ https://www.ebkray.in నందు చూడవలసినదిగా బిడ్డర్స్‌కు సలహా ఇయ్యడమైనది. ఇ-వేలం పూర్తి విధానం సాంకేతిక సహాయం కొరకు నెంబర్ 82912 20220 మరియు **EMD** స్టేటస్ కోసం **support.ebkray@psballiance.com** కు ఇ-మెయిల్ చేయగలరు.

ఆస్తి వివరాలు మరియు ఆస్తి యొక్క ఛాయాచిత్రం కోసం మరియు వేలం యొక్క నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి https://www.ebkray.in ను సందర్శించగలరు. ఈ పోర్టల్‌కు సంబంధించిన వివరణల కోసం దయచేసి **PSB Alliance Pvt. Ltd,** కాంటాక్ట్ 82912 20220 ను సంప్రదించండి.

https://www.ebkray.in వెబ్‌సైట్‌లో ఆస్తి కోసం చూస్తున్నప్పుడు పైన పేర్కొన్న ఆస్తి ఐడి నెంబర్‌ను ఉపయోగించి బిడ్డర్లు చూడగలరు.

తేది : 19.08.2024, ప్రదేశం : తిరుపతి — సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్

పలమనేరు కుప్పం మదనపల్లి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ

PKMUDA

హెచ్చరిక

ప్రజలకు తెలియజేయడము ఏమనగా ఈ క్రింది జాబితాలో పొందుపరచిన స్థలము / ప్లాట్లు ఎటువంటి అనుమతులు లేకుండా అనధికారముగా లే అవుట్లు వేసి ఉన్నారు.

క్ర.సం.	లేఅవుట్ పేరు	విస్తీర్ణము	సర్వే నెంబరు	గ్రామము	మండలం
1	--	4.5	361, 362	పొన్నేటిపాలెం	మదనపల్లె
2	ఇంద్రప్రస్థ	4	761	కొత్తవారిపల్లె	మదనపల్లె
3	--	4	796 PART & 813 PART	కొత్తవారిపల్లె	మదనపల్లె
4	బాలినేని గ్రీన్ పార్క్	9	1377/A, 1378/1D, 1378/2, 1378-1, 1381B, 1377/A2, 1378/1E, 1378/2, 1378-1, 1381B2	చిన్నతిప్ప సముద్రం	మదనపల్లె
5	--	2.5	39 PART & C 40 PART	పోతబోలు	మదనపల్లె
6	--	10	758/6	బసినికొండ	మదనపల్లె
7	--	5	16/1A, 16/2A, 14/1, 14/3A, 17D	పామయ్యగారిపల్లె	మదనపల్లె
8	--	4.16	160/1C, 161 & 163	అంగళ్లు	కురబలకోట
9	--	3	175	అంగళ్లు	కురబలకోట
10	--	4.125	422/B1, 422/H1/B, 423/A1, 424/A1	కల్లుపల్లె	గంగవరం
11	--	6	58/B2/2B2, 60/C2, 61/C2/2B2	చెల్దిగానిపల్లె	రామకుప్పం
12	--	3.18	157, 158, 172	ఈడిగపల్లె	పుంగనూరు
13	--	3.4	1120	మొలకలదిన్నె	మదనపల్లె
14	--	5.6	25/3, 25/2A, 26/2B, 26/2B2C	కుమ్మరనాథమ్	పుంగనూరు
15	--	10	291/C, 292, 291/1C, 292/21A, 2/1C, 1/1C, 292/A	కుమ్మరనాథమ్	పుంగనూరు
16	ఎస్ఎల్‌వీ వుడ్స్	5.16	196/2, 196/4A, 197/8, 197/9, 214/7	కోగిలేరు	పెద్దపంజని

కావున పైన తెలియపరచిన లే అవుట్ల నందు స్థలము లేక ప్లాట్లు కొనుగోలు చేయుట చట్టవిరుద్ధము మరియు ఈ ప్లాట్లకు అమ్మకము, కొనుగోలుకు వీలు లేకుండా రిజిస్ట్రేషన్లు చేయబడవు మరియు ఎటువంటి భవన నిర్మాణ అనుమతులు మంజూరు చేయబడవు. మౌలిక వసతులు అనగా రోడ్లు, కరెంటు, నీరు, డ్రైనేజీ సదుపాయాలు కల్పించబడవు.

దీనిని గమనించవలసిందిగా విజ్ఞప్తి.

గమనిక : అనధికారముగా లే అవుట్ వేసి మరియు అమ్మకాలు చేయుచున్న స్థల యజమానుల లేదా డెవలపర్ల పైన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి.

Sd/- Vice Chairman, PKMUDA

(c) eenadu